@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || ఆదివారం 14, జూలై 2024 || పేజీలు: 04



# కాంగ్రెస్‌లోకి అరికెపూడి గాంధీ..

**సీఎం సమక్షంలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే**
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక
- నేడో, రేపో కాంగ్రెస్‌లోకి పటాన్‌చెరు ఎమ్మెల్యే?

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:
కాంగ్రెసలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక పరంపర కొన సాగుతూనే ఉంది. తాజాగా శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సైతం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఎమ్మెల్యేతో పాటు శేరిలింగంపల్లి, మియాపూర్, చందానగర్, హైదర్‌నగర్ కార్పొరేటర్లు నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులా రఘునాథ్‌రెడ్డి, నార్నె శ్రీనివాస్, పలువురు అనుచరులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా.. అరికెపూడి గాంధీతో కలిపి కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరుకుంది. మిగతా 2లో..



# ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి హవా




**పశ్చిమ బెంగాల్‌లో నాలుగూ తృణమూల్‌కే**
- హిమాచల్, ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ విజయం
- బిహార్‌లో జేడీయూపై స్వతంత్ర అభ్యర్థి గెలుపు
- 13 స్థానాల్లో కేవలం 2 స్థానాలకే బిజెపి పరిమితం
- 11 స్థానాల్లో ఇండియా కూటమి అభ్యర్థుల విజయం
- పశ్చిమబెంగాల్‌లో నాలుగుకు నాలుగూ టీఎంసీకే
- బీజేపీ సృష్టించిన భయం, భ్రమలు పటాపంచలు: రాహుల్‌గాంధీ

2

వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపికి భంగపాటు జరిగింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి గట్టి పోటీ ఇచ్చిన ఇండీ కూటమి ఈనెల 10న జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లోనూ అదే స్థాయిలో పోటీ ఇచ్చింది. మొత్తం 7 రాష్ట్రాల్లో 13 స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలల్లో కూటమి 10సీట్లు గెలుచుకుంది. బీజేపీ కేవలం 2స్థానాలకే పరిమితమైంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, వెస్ట్ బెంగాల్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. ఇండీ కూటమిలోని పార్టీలైన కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్,డీఎమ్‌కే, ఆప్ అభ్యర్థులు బరిలో దిగి విజయం సాధించారు.






# బీసీ కుల గణనకు కార్యాచరణ

- ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభించాం..
- నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2



TELANGANA STATE POWER GENERATION CORPORATION LTD. TSGENCO

# నిరుద్యోగులకు జెన్‌కో షాక్!

- సాంకేతిక కారణాల సాకుతో ఒక్క రోజు ముందు పరీక్షా కేంద్రం మార్పు
- నేడు రెండు కేంద్రాల్లో పరీక్షలు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:
నిరుద్యోగులతో తెలంగాణ జెన్‌కో ఆటాడుతోంది. ఒక్క రోజు ముందు పరీక్ష కేంద్రాన్ని మార్చి వారికి షాక్ ఇచ్చింది. జెన్‌కోలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్స్ (ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్)తో పాటు కెమిస్ట్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 14న కంప్యూటర్ ఆధారిత పరీక్షలు కేపీఎం టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్‌లో జరగనున్నట్లు తొలుత సమాచారమిచ్చింది. ఈ మేరకు హాల్‌టికెట్లనూ జారీ చేశారు. అయితే అనూహ్యంగా 13న(పరీక్షకు ఒక రోజు ముందు) సాంకేతిక కారణాలతో పరీక్ష కేంద్రం మార్చుతున్నట్లు ప్రకటించారు. పరీక్షా కేంద్రం మార్పుపై ఒక్క రోజు ముందు నిర్ణయం తీసుకొని అభ్యర్థులు మళ్లీ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ మిగతా 2లో..












# సాంప్రదాయ వైద్యంపై 4వ ప్రపంచ కాంగ్రెస్

- 2035 వరకు రోగరహిత ప్రపంచంగా మారుద్దాం
- ఆరోగ్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం
- సాంప్రదాయ వైద్యంతో అనారోగ్యాల నివారణ

**హైదరాబాద్ ( నేటి ఫోకస్ న్యూస్) జులై 13 :** ఇంటర్నేషనల్ హోస్టింగ్ ప్రపంచంలోనే ప్రముఖ ఇంటర్నేషనల్ హైదరాబాద్, తెలంగాణాలో సంప్రదాయ వైద్యంపై సదస్సు నిర్వహిస్తున్నాము. ది హోలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్, హైదరాబాద్ ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయ సంప్రదాయ వ్యవస్థ యొక్క పరిశోధన, అభివృద్ధి కోసం అనేక దేశాలతో అనుసంధానం చేస్తున్న సంస్థ మందులు. సాంప్రదాయ ఔషధం అభివృద్ధి వ్యూహంపై సంస్థ దృష్టి సారించింది క్రియాశీల విధానాలను అభివృద్ధి చేయడం, బలోపేతం చేసే కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడంలో సభ్య దేశాలకు మద్దతు ఇవ్వాలని భద్రత, సమర్థత నాణ్యతతో జనాభాను ఆరోగ్యంగా ఉంచడంలో సాంప్రదాయ ఔషధం




పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సంవత్సరం భారతీయ విద్యలో సాంప్రదాయ వైద్యంపై 4వ ప్రపంచ కాంగ్రెస్ 28వ తారీఖున నిర్వహిస్తున్నాము. 28 జూలై 2024న భవన్ ఆడిటోరియం. ఈ ఈవెంట్‌ని గ్లోబల్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంగ్లాండ్ దేశస్తులు అధికారికంగా ప్రకటించారు. 10 రోజులలో (21-30) వివిధ రకాల కార్యకలాపాలతో సాంప్రదాయ వైద్యంపై ప్రపంచంలోని ప్రముఖ అంతర్జాతీయ సమావేశం వివిధ కార్యకలాపాల కింద నిర్వహిస్తున్నాము. ఉచిత ఆరోగ్య శిబిరం, వేప చెట్ల పెంపకం, నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్, క్లినికల్ రీసెర్చ్ ట్రైనింగ్, హై ప్యానెల్ డిస్కషన్, ట్రెడిషనల్ ఇరిడాలజీ వర్క్‌షాప్, అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రమాణ స్వీకారం, అవార్డు వేడుకలు, ప్రకృతివైద్యం ఆచరణాత్మక శిక్షణ, అంతర్జాతీయ చిరోప్రాక్టిక్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామన్నారు విశిష్ట అతిథులు శ్రీ వీరేష్ కసాని డా. సుభాని షేక్, చీఫ్ ఎలక్షన్ కమీషనర్, ప్రొ. డా. దీపక్ రౌత్, డా. డి. వసుధా రాణి, డా. వంశీ కృష్ణ, డా. అందేకర్ శ్రీనివాస్, సామాజిక శాస్త్రవేత్త, పొట్టి చిట్టిబాబు, డాక్టర్ గీతా నాగశ్రీ (గైనకాలజిస్ట్ ఆంకాలజిస్ట్, గచ్చిబౌలి కేర్ హాస్పిటల్), డా. ఎ. ఝాన్సీ రాణి (ప్రసూతి %ంది% గైనకాలజిస్ట్, బిర్లా ఫెర్టిలిటీ %ంది% ఐవిఎఫ్), బొల్లమల్ల నర్సింగ్ రావు, చైర్మన్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ %ంది% క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ (తెలంగాణ) హాస్పిటల్ పాలకమండలి సభ్యులు డా. ఎం. పద్మ భాను (ప్రధాన కార్యదర్శి), డా. జ్యోతి గొట్టుముక్కల (ముఖ్యమంత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), డాక్టర్ ఫిలోమినా కే.జే (జనరల్ సెక్రటరీ), డాక్టర్ సింధుజా రవి, తెలంగాణ ( తెలంగాణ) మరియు నేషనల్ బాడీ డాక్టర్ మహమూద్ నవాజ్ ఖాన్ (స్టేట్ కోఆర్డినేటర్, తెలంగాణ), డాక్టర్ హర్షలా టిప్నిస్ (జిల్లా కోఆర్డినేటర్, సికింద్రాబాద్, తెలంగాణ), డాక్టర్ సహజ ఆకుతోట, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ), విలేకరుల సమావేశంలో గులాం హుస్సేన్ (జిల్లా కోఆర్డినేటర్, రంగారెడ్డి, తెలంగాణ) పాల్గొన్నారు. హోలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ 4వ ప్రపంచానికి ఉచిత ప్రవేశంతో వైద్య విద్యార్థులందరినీ, ఆరోగ్యం కోరుకునే వారందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- కూకట్‌పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు
- కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టు చెయ్యడం అప్రజాస్వామికం
- అక్రమ అరెస్టును ఖండిస్తున్నాము: సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

**సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**ఫోకస్ న్యూస్, బాలానగర్ కంటోన్మెంట్ జూలై 13:** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలానగర్ మండలంలో స్థానిక పోలీసులు




సీఐటీయూ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లిలోని జేఎన్టీయూకీ వస్తున్న సందర్భంగా బాలనగర్ పోలీసులు ఉద్యమకారులను ముందస్తు అరెస్టు చేశారని ఇది అప్రజస్వామికమని అన్నారు. ఆశ యూనియన్ నాయకులు అనిత, సబియా, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు వసంత లక్ష్మి, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జి. కార్తిక్ లను ముందస్తు అరెస్ట్ లు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్త అని రంగాల కార్మికులకు జీతాలు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వారి గురుంచి మాట్లాడకుండా కాలయాపన చేస్తుందాని తెలిపారు. అక్రమ అరెస్టు లతో కార్మికుల ఉద్యమలను ఆపలేరు అని హెచ్చరించారు. ఆశ, అంగన్వాడీ ల జీతాలు పెంచాలని లేని పక్షంలో తప్పకుండా అడుగు అడుగున అడ్డుకుంటామాని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో భయం మొదలైందాని, కార్మికుల ను నిర్బంధం చేసే ఏ ప్రభుత్వాలు బాగు పడ్డాడట్లు చరిత్ర లో లేదు అని ప్రశ్నించారు కార్మికులు అరెస్ట్ లకు నిరసనగా నల్ల బ్యాడ్జీల తో నిరసన తెలిపారు.

# రైతు భరోసా ఇవ్వలేకే

## అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన

- రైతులను అరకిలో మీటర్ దూరం నిర్బంధించి కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ చేయడం శోచనీయం
- రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** రైతులకు రైతు భరోసా ఇవ్వలేక అభిప్రాయ సేకరణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ లు విమర్శించారు. శనివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో అలవికాని హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ప్రజలను, రైతులను మోసపూరిత అభిప్రాయ సేకరణలతో దగా చేస్తోందని మండిపడ్డారు. డిసెంబర్ 12న అధికారంలోకి రాగానే తాము 10 వేలకు బదులు 15000 అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుపాకి రాముడు తూటాల వలె ప్రజల ముందు వల్లించి మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల అభిప్రాయ సేకరణ పేరిట ప్రజాధనాన్ని వృధా చేస్తూ గాలి మోటార్లలో తిరుగుతూ రైతులను అర కిలోమీటర్ దూరాన నిర్బంధించి కాంగ్రెస్ కార్యకర్తలనే రైతులుగా గుర్తిస్తూ వారికి పాసులు జారీ చేసి అభిప్రాయ సేకరణలో పాల్గొనేలా ప్రభుత్వం కుట్రలు చేసిందని అన్నారు.తమ ప్రభుత్వ హయాంలో 70 వేల రైతు కుటుంబాలు ఉండగా 69 వేల రైతు కుటుంబాలకు రైతు బంధు ఇచ్చామని గుర్తు చేశారు. ఐదు ఎకరాల లోపు 92 శాతం మంది రైతులు భూములు కలిగి ఉన్నారని ఆరు శాతం మంది రైతులు 10 ఎకరాల నుంచి 20, 30 ఎకరాల భూస్వాములు ఉన్నారని తెలిపారు. రెండు శాతం మాత్రమే జాగీర్దారులు, జమీందారులు 100 ఎకరాల పై బడి ఉన్నారని తెలిపారు. కేవలం ఎనిమిది శాతం ఉన్న ధనికుల కోసం 92 శాతం ఉన్న పేద రైతుల పొట్ట కొట్టడం న్యాయంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కాల యాపనలు కట్టిపెట్టి వెంటనే రైతులకు పెంచిన రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగన్న యాదవ్, స్టార్ రహీం, కంచరవి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, మన్యం, నందిమల్ల రాము, కడుకుంట్ల వెంకటేష్, తోట శ్రీను, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నేతలు

# ఆర్థిక సహాయం అందజేత

**మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 13:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన దండోల్ల నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. మృతి చెందడంతో ఆర్థిక సాయం ఐదు వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్శ నర్సింలు గుప్తా, సిహెచ్ దేవేందర్ రెడ్డి, నాయిని ఇంద్రసేనారెడ్డి,బెజగం రవీందర్ గుప్తా , ఎర్రం రవీందర్ గుప్తా, మెంబర్ మల్లయ్య, నర్సింలు, పకీర్ గౌస్, ఏసోబు, దుర్గేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 35లక్షల విలువైన గంజాయి పట్టివేత

**నల్లగొండ, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 12:** జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రూ. 35 లక్షల విలువ గల 1 క్వింటాల్నర గంజాయిని పట్టుకున్నారు. ఈ సంధర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నూనవత్ జగన్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేశామని చెప్పారు. రెండు కార్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. మరో నలుగురు నిందితులు పరారిలో ఉన్నారని తెలిపారు. నూనావత్ మంచ్యా నాయక్, ఆంగోతు నాగరాజు,బాణోతు సాయి, భూక్యా రాము కోసం పోలీస్ టీం వెతుకుతున్నారని తెలిపారు. జిల్లా పై నిరంతర నిఘా పెట్టామని గంజాయి లాంటి మాధకద్రవ్యాలు తెస్తే కఠినంగా ఉంటామని చెప్పారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# అపార్ట్‌మెంట్ నుంచి దూకి యువతి ఆత్మహత్య

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:** హైదరాబాద్‌లో దారుణం జరిగింది. మియాపూర్ జనప్రియ అపార్ట్ మెంట్ పై నుండి ఓ యువతి దూకి ఆత్మహత్య చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లో నివసాం ఉంటున్న 25ఏళ్ల శృతిపై అంతస్తు నుంచి కిందకు దూకింది. దీంతో తీవ్ర రక్త స్రవంతో యువతి కొట్టిమిట్టాడింది. స్థానికులు యువతిని గమనించి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి తీసుకెళ్లే క్రమంలోనే శృతి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు యువతి మృతిపై కేసు నమోదు చేసుకున్నారు. డిప్రెషన్ కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# కెయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

- ఆందోళనకు దిగిన విద్యార్థులు

**వరంగల్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:** వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. వర్సిటీలోని పోతన ఉమెన్స్ హాస్టల్‌లోని ఓ గదిలో అర్ధరాత్రి స్లాబ్ కుప్పకూలింది. అయితే ఆ సమయంలో గదిలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో ఉండాలంటే ప్రాణాలమీదికి వస్తున్నదని, ఎన్నిసార్లు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతున్నదని చెప్పారు. హాస్టల్ వార్డెన్‌ను నిలదీశారు. పైకప్పు ఊడిన ఘటనపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాణిరుద్రమదేవి హాస్టల్‌ను పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని నిలదిశారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనతో వాగ్వాదానికి దిగారు. రిజిస్ట్రార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.కాగా, గత నెల 29న వర్సిటీ క్యాంపస్‌లోని ఉమెన్స్ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడటంతో పీజీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న లూనావత్ సంధ్య అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఫ్యాన్ మీదపడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. తోటి విద్యార్థులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో హాస్టల్‌లోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కేయూలోని రాణిరుద్రమ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ మల్లారెడ్డి పరిశీలించారు. దీంతో విద్యార్థులు ఆయన్ను అడ్డుకున్నారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కేయూ రిజిస్ట్రార్ తో వాగ్వాదానికి దిగారు. శుక్రవారం కేయూ వసతిగృహంలోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

## హైదరాబాద్‌లో రెచ్చిపోతున్న

# రౌడీమూక

### కిడ్నాప్ కేసులో పోలీసులపైకి దాడికి రైడీల యత్నం

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:** హైదరాబాద్‌లో రౌడీ మూకలు, దొంగల ముఠాలు రెచ్చిపోతున్నాయి. వారి ఆగడాలను అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపైనే దాడులకు తెగబడుతున్నాయి. ఇటీవల అంబర్‌పేట వద్ద పార్థి గ్యాంగ్ ముఠా సభ్యులను పట్టుకోవడానికి పోలీసులు యత్నించగా.. నిందితులు కత్తులతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి మరీ వారిని అరెస్టు చేశారు. మరో రౌడీ మూక గండిపేట బృందావన్ కాలనీలో పోలీసులపై దాడికి యత్నిం చింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కిడ్నాప్ కేసులో నిందితులను పట్టుకునేందుకు వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులపై కత్తులు, హాకీస్టిక్స్‌తో రౌడీ మూక దాడికి యత్నించింది. వారిని కట్టడి చేయడానికి అక్కడున్న పోలీసులు స్టేషన్‌కు సమాచారం ఇచ్చి అదనపు బలగాలను రప్పించారు. దీంతో రౌడీ మూక పరారయ్యేందుకు యత్నించింది. పారిపోతున్న వారిలో నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. భూ వివాదం నేపథ్యంలో ఈ నెల 10న నరేందర్, ప్రవీణ్‌ను ఈ ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారు. రూ.25 కోట్ల విలువైన స్థలంలో వీరు తిష్టవేశారు. దీంతో బాధితులు కబ్జా విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిని అరెస్టు చేసే సమయంలో ప్రతిఘటన ఎదురైంది. ఎట్టకేలకు అరెస్టు చేసిన వారిని పోలీసులు శుక్రవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపర్చగా నిందితులకు న్యాయస్థానం ఏడు రోజులు రిమాండ్ విధించింది.

# కొత్తూరు జంక్షన్ వద్ద ప్రమాదం

### స్కూటీపై వెళుతున్న వ్యక్తి మృతి

**రంగారెడ్డి, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:** లారీ డ్రైవర్ నిర్లక్షానికి నిండు ప్రాణం బలైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు వై జంక్షన్ వద్ద ఓ డీసీఎం యూటర్న్ తీసుకుంటున్నది. అదే సమయంలో పైపుల లోడుతో వస్తున్న కంటైనర్ డ్రైవర్ దగ్గరికి వచ్చిన తర్వాత దానిని గమనించాడు. వెంటనే కుడివైపు లారీని తిప్పాడు. దీంతో డీసీఎంను ఢీకొట్టుకుంటూ రోడ్డుకు అవతలివైపు వెళ్లిన కంటైనర్.. కాటన్ లోడుతోవెళ్తున్న మరో లారీని ఢీకొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ వెళ్తున్న అంజయ్యపై లారీ పడిపోయింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్కూటీ వెనక సీట్‌లో కూర్చున్న మరో వ్యక్తి తీవ్రగా గాయపడ్డాడు. ఈ విషాద ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. స్క్రాప్ డీసీఎం కొత్తూరు టౌన్ నుంచి, వై జంక్షన్ వద్ద హైవేపై యూటర్న్ అవుతుంది. అదే సమయంలో కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు పైపుల లారీ కంటైనర్ ను డ్రైవర్ ప్రహాల్లాద అతివేగంగా నడుపుకుంటూ వచ్చి కుడివైపు టర్న్ చేస్తూ స్క్రాప్ డీసీఎంను ఢీ కొట్టుకుంటూ హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వెళుతున్న కాటన్ దిమ్మెల లారీని కూడా ఢీకొట్టాడు. లారీ ఎడమవైపు పల్టీ కొట్టింది. అదే వైపు నుంచి స్కూటీ నడుపుకుంటూ వెళ్తున్న పెంజర్ల గ్రామానికి చెందిన కందివనం అంజయ్య పై పడింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. స్కూటీ వెనుక ఉన్న దినేష్‌కు గాయాలు అయ్యాయి. అలాగే కంటైనర్ డ్రైవర్ ప్రహాల్లాద కూడా గాయపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపారు.

## ఒడిషాలో ప్రమాదానికి గురైన

# హైదరాబాద్ బస్సు

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 13:** హైదరాబాద్ నుంచి యాత్రికులతో బయలుదేరి ఒడిశా వెళ్లిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాక ప్రాంతానికి 23 మంది తీర్థయాత్ర నిమిత్తం ఒడిశా వెళ్లారు. బరంపురం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బస్సును మరో ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను ఉదయ్‌సింగ్, క్రాంతిభాయ్, ఉప్పలయ్యగా గుర్తించారు. మరో 20 మందికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

నేటి ఫోకస్ న్యూస్


ఆదివారం 14, జూలై 2024

# వెయ్యి కోట్ల క్లబ్‌లో 'కల్కి'

## - ప్రభాస్ కర్ణుడి గెటప్ విడుదల..




పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తోంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కర్ణుడి గెటప్‌లో ఉన్న ప్రభాస్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడవ సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్ పేరిటా ఉన్నాయి. యూనివర్శల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు కొత్త అనుభూతిని పంచుతుంది. చాలా కాలం తరువాత థియేటర్లు ప్రేక్షకులతో కళ కళలాడుతున్నాయి. గత కొంతకాలంగా సినిమాలు లేక, సరైన కంటెంట్‌తో సినిమాలు రాక విసిగిపోయిన ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతితో పాటు మంచి సినిమా చూశామన్న ఆనందాన్ని ఇచ్చింది. అందుకే ప్రేక్షకులు ఈ చిత్రానికి అత్యంత భారీ విజయాన్ని అందించారు. ముఖ్యంగా చిత్రంలో వున్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్, విజువల్స్ చూసి, తెలుగు సినిమా స్థాయిని ప్రశంసిస్తున్నారు. దీంతో పాటు ఈ చిత్రానికి సమయం కూడా కలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో ఇంతటి భారీ స్థాయి సినిమా రాకపోవడంతో పాటు సినిమాకు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజీగా మారింది. సినిమాలో కీలకంగా వున్న బుజ్జి కారు, ఇలా సినిమాలో పాటు చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు అలరించే అంశాలు ఈ చిత్రంలో వుండటం కూడా మరో కారణం.




# మమ్ముట్టితో జతకట్టిన నయనతార

## మళయాళ మూవీలో తళుక్కుమన్న తార

ఈ ఏడాది ప్రారంభంలో 'భ్రమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. ముమ్ముట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు. అక్కడ సంప్రదాయ దుస్తుల్లో మెరిశారీ జంట. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు నయన్. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం నయన్ చేతిలో తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పది చిత్రాలున్నాయి.



# 2న విడుదలవుతున్న తిరగబడరా సామీ..

రాజ్ తరుణ్, దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి కాంబినేషన్‌లో వస్తున్న 'తిరగబడరసామి' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాజ్ తరుణ్ సరసన వివాదాస్పద నటి మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రచార వీడియోలు ఈమధ్యనే విడుదలయ్యాయి, సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్నాయి కూడా. రాజ్ తరుణ్ ప్రియురాలు అని చెప్పు కుంటున్న లావణ్య కారనంగా ఇప్పుడు వీరిద్దరి మధ్య ఎఫైర్ పోలీస్ స్టేషన్లు, కేసుల దాకా వెళ్లింది. ఈ కేసు ఇప్పుడు దర్యాప్తులో వుంది. లావణ్య తన ఫిర్యాదులో, రాజ్ తరుణ్ కి ఈ 'తిరగబడరా సామి' సినిమాలో నటించిన కథానాయకురాలు మాల్వి మల్హోత్రాకు మధ్య సంబంధం వుంది అని ఆరోపించింది. ఆధారాలు కూడా పోలీసులకి ఇచ్చినట్టుగా తెలిసింది. అయితే ఇదే సమయంలో రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రాలు నటించిన ఈ సినిమాని ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చెయ్యడానికి నిర్వాహకులు సన్నద్ధం అయ్యారు. రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రా ఈ ఇద్దరూ ఇప్పుడు వివాదంలో ఉండడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఆ వివాదం ఈ సినిమాకి ప్లస్ అవుతుందా, లేక మైనస్ అవుతుందా అన్న చర్చ నడుస్తోంది.



# లావుగా ఉంటే పెళ్లి చేసుకోవద్దా?

తన గురించి వ్యక్తిగత విమర్శలు చేసిన ఒక సీనియర్ జర్నలిస్టును ఉద్దేశించి నటి రోహిణి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ విషయం గురించైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాలో తాజాగా వీడియో షేర్ చేశారు. బర్త్‌డే బాయ్' ప్రమోషన్స్‌లో భాగంగా రేవ్ పార్టీ థీమ్‌తో ఒక ప్రాంక్ వీడియో చేశా. సోషల్‌మీడియాలో అది బాగా వైరల్‌గా మారింది. ఇది కేవలం ప్రమోషన్ మాత్రమేనని, నిజమైన రేవ్ పార్టీ కాదని చాలామందికి అర్థమైంది. ఆ వీడియోపై ఇటీవల ఒక సీనియర్ జర్నలిస్ట్ ఇచ్చిన ఇంటర్వ్యూ చూశా. ఏదైనా సంఘటన గురించి మాట్లాడేటప్పుడు అది నిజమా? కాదా? అనేది తెలుసుకొని మాట్లాడాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు కామెంట్స్ చేయకూడదు. నేను మందు తాగను. సినిమాల్లో భాగంగా కొన్ని సీన్స్‌లో అలా కనిపించినంత మాత్రాన బయట అలా చేస్తామా? వ్యక్తిగతంగాను కామెంట్స్ చేశారు. సర్జరీ కారణంగా నేను లావయ్యానని.. పెళ్లి చేసుకునే ఉద్దేశం తనకు లేదన్నారు. లావుగా ఉంటే పెళ్లి చేసుకోకూడదా? జర్నలిస్టులంటే నిజానిజాలను తెలుసుకొని సరైన సమాచారాన్ని అందించేవారు.

